## ఎండల తీవ్రతకు మహిళ మృతి



**టీ మీడియా, ఏప్రిల్ 14 ,కొణిజర్ల:** మండల పరిధిలో తనికెళ్ల గ్రామానికి చెందిన ముత్యాల సత్యవతి (55), ముత్యాల పెద్ద వెంకన్న భార్య, తీవ్ర ఎండల ప్రభావంతో అకాల మరణం చెందారు. ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, సత్యవతి రోజూ వ్యవసాయ పనుల నిమిత్తం తోటలకు వెళ్లేవారు. ఇటీవల పెరిగిన ఎండల కారణంగా గత రెండు రోజులుగా అనారోగ్యంతో ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నారు.మంగళవారం ఉదయం ఉదయం అకస్మాత్తుగా కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు,తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 91
సంచిక : 211
పేజీలు : 4


బుధవారం, ఏప్రిల్ 15, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# కాంట్రాక్ట్ ఫార్మింగ్‌లో

# భారీ స్కాం..?



भारतीय गैर न्यायिक
बीस रुपये
Rs.20
रु.20
TWENTY RUPEES
INDIA
INDIA NON JUDICIAL
TELANGANA

INDIGO SEEDS

### -రిజిస్ట్రేషన్ లేకుండా సాగు

### -నకిలీ అగ్రిమెంట్ లు

**టీ మీడియా, ఏప్రిల్ 14 ,ఖమ్మం**

రైతుగా, సుదీర్ఘ అనుభవం కలిగిన రాజకీయ వేత్తగా, ప్రస్తుతం తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లాలో... విత్తన వ్యవస్థ విస్తృతంగా పెరిగింది.అయితే, ఈ వృద్ధి వెనుక కాంట్రాక్ట్ ఫార్మింగ్ ముసుగులో అనేక అనియంత్రిత కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.లక్షల ఎకరాల్లో సాగు... వేలాది రైతులు పాల్గొంటున్న ఈ వ్యవస్థలో ఒప్పందాల రిజిస్ట్రేషన్ లేకపోవడం, ఆర్గనైజర్ల గందరగోళం, ధరల వివాదాలు వంటి సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి.నకిలీ అగ్రిమెంట్ లు బైట పడ్డాయి.వేల సంఖ్యలో నకిలీ అగ్రిమెంట్లు ఉన్నాయా? అనే అనుమానం వ్యక్తమవుతోంది.లభ్యమైన సమాచారం ప్రకారం,శ్రీనివాసరావు అనే వ్యక్తి తనకు అధికారిక అథరైజేషన్ లేకపోయినా "ఇండిగో సీడ్స్" కంపెనీ ప్రతినిధిగా పేర్కొంటూలంబాడీ రైతులకు ?20 స్టాంప్ పేపర్‌పై అగ్రిమెంట్లు ఇచ్చినట్లు ఆరోపణలు



వినిపిస్తున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా పరిశీలించాల్సి ఉన్నప్పటికీ కొందరు అధికారులుఅక్రమార్కులతో కుమ్మక్కయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇండిగో సీడ్స్ కంపెనీకి ఈ వ్యక్తికి సంబంధం ఉందా?అథరైజేషన్ లెటర్ ఉందా?పూర్తి స్థాయి విచారణబాధ్యులపై చర్యలురైతులకు రక్షణతీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లా మొత్తం సాగు విస్తీర్ణం సుమారు 2,61,360 హెక్టార్లు (దాదాపు 6.45 లక్షల ఎకరాలు). మొత్తం వ్యవసాయ హోల్డింగ్స్: 2.67 లక్షల రైతు కుటుంబాలు .విత్తన 60,000 మంది విత్తన రైతులు. సాగు విస్తీర్ణం: 80,000 -- 1,50,000 ఎకరాలు ముఖ్యంగా: హైబ్రిడ్ వరి.మక్కజొన్నకాటన్ సీడ్ ప్రొడక్షన్.భారీ విత్తన వ్యవస్థ ఉంది

**వేలాది రైతులు, ఆర్గనైజర్లు ఉన్నారుకానీ:** రిజిస్ట్రేషన్ సిస్టమ్ బలహీనంగా ఉందిఅధికారిక డేటా క్లియర్‌గా లేదు.జిల్లాలో లక్షల ఎకరాల్లో విత్తన సాగు జరుగుతున్నప్పటికీదానికి సంబంధించిన కాంట్రాక్ట్ ఫార్మింగ్ ఒప్పందాలపైవ్యవసాయ శాఖ వద్ద పూర్తి డేటా లేదు.ఈ రంగంఇప్పటికీ పెద్ద మొత్తంలో అనధికార వ్యవస్థలోనే కొనసాగుతోంది.

**వ్యవసాయ శాఖ పాత్ర...**

కాంట్రాక్ట్ ఫార్మింగ్ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో... రైతుల రక్షణ, కంపెనీల నియంత్రణలో వ్యవసాయ శాఖ కీలక పాత్ర పోషించాల్సి ఉంది. కానీ గ్రౌండ్‌లో పరిస్థితి ఎలా ఉంది అన్నది ప్రశ్నార్థకంగా మారింది. వ్యవసాయ శాఖాధికారులు చేయాల్సింది:

**1. ఒప్పందాల రిజిస్ట్రేషన్** కంపెనీ మధ్య ఒప్పందాలను నమోదు చేయాలి.రూల్స్ ప్రకారం ఉన్నాయో లేదో పరిశీలించాలి.2. ధర ఒ షరతుల పరిశీలనముందుగానే ధర నిర్ణయం ఉందా?రైతుకు నష్టం

మిగతా 4లో

# అధికారం లేక విపక్షం విలవిల

### ఇబ్బందులున్నా ఇచ్చిన

### మాట నిలబెట్టుకుంటాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**టీ.మీడియా.ఏప్రిల్14 ,ఖమ్మం:** గత పాలకులు గోరంత చేసి కొండంత చెప్పుకున్నారు.. కానీ మన ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేస్తున్నా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడి ఉన్నాం. కార్యకర్తలు నడుం బిగించి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ వివరించాలి' అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో ఆయన మాట్లాడారు.

**కార్యకర్తలే ఈ ప్రభుత్వానికి పునాది**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కొనసాగుతున్నది కార్యకర్తల ప్రభుత్వమని పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలనే తపనతో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. కార్యకర్తల కష్టం, పోరాట ఫలితంగానే నేడు

మిగతా 4లో






## మంత్రి పొంగులేటి స్వగ్రామంలో ఆధ్యాత్మిక ప్రభ

### -హాజరైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రసాద్ రెడ్డి దంపతులు

**టీ మీడియా ,ఏప్రిల్ 14 , కల్లూరు:** భక్తిశ్రద్ధలు... ఆధ్యాత్మిక పరిమళాల మధ్య కల్లూరు మండలం నారాయణపురం గ్రామం పులకించిపోయింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిస్వగృహంలో హనుమాన్ చాలీసా పారాయణ ఘట్టంఅత్యంత వైభవంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ సాగింది. మంగళవారం నాటి పవిత్ర ఘడియల్లో ఆంజనేయ స్వామి స్తోత్ర పారాయణంతో మంత్రి నివాసం ఆధ్యాత్మిక వేదికను తలపించింది.

**కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక ఆరాధన**

ఈ పవిత్ర కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యం సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి శ్రీలక్ష్మి రెడ్డి దంపతులు భక్తితో పారాయణం చేశారు. కుటుంబ సభ్యులందరూ ఏకమై సామూహికంగా హనుమాన్ చాలీసా పఠిస్తుంటే ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.శుభం భూయాత్ – రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుతూ.. కేవలం ఆధ్యాత్మిక సాధనకే కాకుండా, లోక కళ్యాణార్థం, రాష్ట్ర ప్రజలందరి క్షేమం కోరుతూ ఈ పారాయణాన్ని నిర్వహించారు. "రామదూత" ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



## బీఆర్ఎస్ భవన్‌లో

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**టీ మీడియా ,ఏప్రిల్ 14 ,ఖమ్మం:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఖమ్మం జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్) లో వైభవంగా నిర్వహించబడ్డాయి. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆదేశానుసారం పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. నేడు తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్. దళితులు, గిరిజనులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పడ్డ శ్రమ వెలకట్టలేనిది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రాధాన్యత ఎంతో ఉంది," అని పేర్కొన్నారు.కుల వివక్ష లేని సమాజం కోసం అంబేద్కర్ కలలు కన్నారని, ఆ దిశగా బిఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "శిక్షించు, పోరాడు, సంఘటించు" అనే అంబేద్కర్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. దళిత బంధు వంటి విప్లవాత్మక పథకాల ద్వారా అంబేద్కర్ ఆశయాలను నిజం చేస్తున్న ఘనత మన పార్టీకే దక్కుతుందని వారు ఉద్ఘాటించారు. జై భీమ్.. జై తెలంగాణ నినాదాలతో తెలంగాణ భవన్ ప్రాంగణం మారుమోగింది.

## ఆంజనేయ స్వామి ఆలయానికి బెల్ కంపెనీ జీఎం వితరణ

**టీ మీడియా,ఏప్రిల్14,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లి మండల పరిధిలోని అనంతరంతండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి హైదరాబాద్ బెల్ కంపెనీ జనరల్ మేనేజర్, కారేపల్లి శ్రీరామ డైరీ ఫామ్ అధినేత గుగులోత్ రవి నాయక్ రూ.10వేలు వితరణ చేశారు.



మంగళవారం తరుణ కలిసిన గ్రామస్తులకు బెల్ కంపెనీ జీఎం రవికుమార్ రూ.10వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నరేష్ టిఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాటం







### -ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్

**టీ మీడియా ,ఏప్రిల్ 14 ,ఖమ్మం :** హక్కుల కోసంపోరాడుదామని సామాజిక సమానత్వం కోరుతూ,నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం భరతమాత ముద్దుబిడ్డ, భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడు భారత రాజ్యాంగం ద్వారా కార్మిక వర్గానికి కల్పించిన హక్కుల రక్షణ కోసం ఐక్యంగా కలిసి పోరాడుదామని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఖమ్మం రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు,డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య లు పిలుపునిచ్చారు. భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఉదయం సిహెచ్.వి రామయ్య స్మారక భవనం వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుర్రం రామారావు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఏర్పాటు అయింది.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగానివాళు లర్పించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మాధవరావు,రోశయ్య లు ప్రసంగిస్తూ అనేక అవమానాలు అసమానతలు తన జీవిత కాలంలో ఎదుర్కొన్న బి.ఆర్ అంబేద్కర్ స్వాతంత్ర భారతదేశానికి అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు.అందులో కార్మిక వర్గానికి అనేక సౌకర్యాలు, హక్కులు కల్పించారని పేర్కొన్నారు.అయితే నేడు రాజ్యాంగంలో నిర్దేశించిన హక్కులు,సౌకర్యాలు కాలరాయ పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు, యజమానులకు అనుకూలంగా విధానాలు రూపొందిస్తున్న నేటి కాలంలో కార్మిక వర్గం రాజ్యాంగం నిర్దేశిత హక్కుల రక్షణ కోసం మరింత ఐక్యంగా పోరాడాలని,బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా హక్కుల రక్షణ కోసం ఐక్య పోరాటాలే కార్మికులకు శరణ్యమని పేర్కొన్నారు.సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా,హక్కుల రక్షణ కోసం పోరాడటమే అంబేద్కర్ మహాశయునికి మనము ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ అంబేద్కర్ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించిన ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు రీజినల్ మహిళా కన్వీనింగ్ కమిటీ నాయకురాలు డి.సరిత డిపో నాయకురాలు ఎస్.రామలక్ష్మి,డిపో కమిటీ కోశాధికారి గడ్డం అయోధ్య,నాయకులు బుగ్గవీటి లింగమూర్తి,షేక్ మౌలానా,దస్తగిరి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆకుతోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కూసుమంచి విద్యార్థినికి రాష్ట్ర బహుమతి

### మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, సీతక్కలచే బహుమతి ప్రధానం



**టీ మీడియా, ఏప్రిల్ 14 ,కూసుమంచి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో కూసుమంచి ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థిని రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచారుబాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ ల ప్రభావం –మారిన బడుగు వర్గాల బతుకు చిత్రం"లి అనే శీర్షికపైనిర్వహించిన వ్యాసరచన పోటీలో (ప్రీ –మెట్రిక్ కేటగిరిలో) కూసుమంచి ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్నఎస్ సి డి డి బాలికల వసతి గృహం విద్యార్థిని ఎన్. రమ్య తృతీయ బహుమతిని గెలుచుకుంది .ఈ బహుమతిని (ఈరోజు) మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగరంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్ లో అధికారికంగానిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ( సీతక్క) చేతుల మీదుగా జ్ఞాపిక ,ప్రశంస పత్రం,రూ.1000 నగదు బహుమతినిఅందుకున్నారు. ఇదే విద్యార్థిని ఖమ్మం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి బాలికల ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారిణి వినోద పాల్గొన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ , అదనపు సంచాలకులతో పాటు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు జ్యోతి ,అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవూఫ్ లకు విజేత రమ్య ,హెచ్ డబ్ల్యు ఓ.జి. వినోద కృతజ్ఞతలు తెలిపారు.

# బి వి కె ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**టీ.మీడియా,ఏప్రిల్14 ,ఖమ్మం :** బోడేపూడి విజ్ఞాన కేంద్రం( బి వి కె) ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది..అదేవిధంగా 3 నెలల పాటు రెండవ దఫా ఉచిత కుట్టు మిషన్ శ్రామిక మహిళలు మరియు మధ్యతరగతి మహిళలు నేర్చుకున్నారు.. నేర్చుకున్న వాటిని స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శనగా ఏర్పాటు చేశారు..



అనంతరం జరిగిన సభలో బి వి కె చైర్మన్ తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం బి వి కె ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం వారి చైతన్యానికి నిదర్శనం అన్నారు.. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్ని కులాలు అన్ని మతాలు కలిసి జీవించాలని హక్కులకై పోరాడాలని మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అప్పుడే మనమంతా అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోతామని అన్నారు.. బివికె జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో నేర్పిన వారందరికీ బివికె తరపున ఉచిత మిషన్ లు అందచేయడం జరిగిందని నేడు రెండవ బ్యాచ్ కూడా నేర్చుకొని వెళ్ళడం గర్వంగా ఉందని అన్నారు.. శిక్షణ ఇచ్చిన పి ప్రమీల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమానికి నన్నక గోవిందరావు అధ్యక్షత వహించారు.. ఈ కార్యక్రమంలో వాసిరెడ్ వీరభద్రం, సామినేని నాగేశ్వరరావు, ఎస్ కె అఫ్జల్, పి ప్రమీల, నెల్లూరి వీరబాబు, జి శ్రీదేవి, వెంకట లక్ష్మి, నాగేశ్వరరావు, రాధాక్రిష్ణ, లాలమ్మ, కోటేశ్వరి, భూలక్ష్మి మరియు కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలు అందరూ పాల్గొని అంబేద్కర్ కు నివాళులు అర్పించారు..



## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

### -8 మంది పేకాట రాయుడులు అరెస్ట్.

**టీ మీడియా ,ఏప్రిల్ 14 ,కొణిజర్ల:**కొణిజర్ల పిఎస్ పరిధిలోని వెంకటాపురం శివారు వైరా చెరువు కట్ట సమీపంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, మంగళవారం సాయంత్రం సుమారు 5.45 గంటల సమయంలో తుమ్మ చెట్టు కింద కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం అందింది. వెంటనే పోలీసులు సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని రైడ్ నిర్వహించారు.ఈ దాడిలో ఎనిమిది మంది వ్యక్తులు పట్టుబడగా, ముగ్గురు అక్కడి నుంచి పరారయ్యారు. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ.20,000 నగదు, ఒక మోటార్ సైకిల్, ఐదు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరారైన వారిని గుర్తించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎస్ ఐ సూరజ్ తెలిపారు.



## అంబేద్కర్ జయంతి వేడుక లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే

**టీ మీడియా, ఏప్రిల్ 14, అశ్వరావుపేట:**భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా!! బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం సమానత్వం రాజ్యాంగ పరిరక్షణ అనే మహత్తర విలువలను దేశానికి అందించిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ప్రతి ఒక్కరు అంబేద్కర్ బాటలో నడుస్తూ విద్య, సమాన హక్కులు, సామాజిక అభివృద్ధి కోసం కృషి చేయాలి రాష్ట్ర ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలను అమలు చేసే దిశగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు

నేటి సమాజంలో వివక్షలకు తావులేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం మనందరి బాధ్యత అని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ఎంపీడీవో రవీందర్ రెడ్డి ఎంఈఓ జగపతి సీఐ నాగరాజు రెడ్డి ఎస్సై: సాయి కిషోర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ వాసం రాణి అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ అంబేద్కర్ వాది శ్రీ డా!! కొచ్చర్ల శ్రీనివాసరావు మరియు మండల అధికారులు,అంబేద్కర్ యూత్ సభ్యులు పలు గ్రామపంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఇతర పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు.

## మాజీ ఎమ్మెల్యే కుమార్తె వర్ధంతి

**టి మీడియా ,ఏప్రిల్ 14 ,అశ్వరావుపేట:**మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కుమార్తె 4వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన తెలంగాణ జాగృతి అశ్వరావుపేట నియోజకవర్గ నవ యువ నాయకుడు సామాజిక ఉద్యమ కారుడు లాయర్ సోడెం వెంకట్ ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు అడ్వకేట్ మత్తె సతీష్ మాజీ సర్పంచ్ తాటి పోతురాజు కురుసుం రాంబాబు మరియు ఆయన అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం

### విగ్రహ ఆవిష్కరణ సభలో వక్తలు

**టీ మీడియా, ఏప్రిల్ 14 ,కూసుమంచి:**ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని వక్తలు వ్యాఖ్యానించారు. కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటు జరిగింది. శనివారం విగ్రహావిష్కరణ జరిగిన సందర్భంగా జుజ్జులరావుపేట గ్రామ సర్పంచ్ దాట్ల సతీష్ అధ్యక్షతన జరిగిన సభలో వెంకయ్య, వెంకటమ్మ వేద సన్నిహిత మెమోరియల్ ట్రస్టు చైర్మన్, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్. కోరిపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అట్టడుగు సబ్బండ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం, శ్రామికులు మహిళలు హక్కుల కోసం అంబేద్కర్ మహాశయుడు ఎంతో కృషి చేశారని కొని ఆడారు. సర్పంచ్ దాట్ల సతీష్ మాట్లాడుతూ చదువుకుంటే అన్ని సాధించవచ్చు అని చెప్పిన అంబేద్కర్ బోధనతో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని కోరారు. జుజ్జులరావుపేట గ్రామ ఎస్సీ కాలనీ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నూతన విగ్రహ ఏర్పాటు జరిగింది. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జుదరావుపేట పెద్దలు యువత మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలలు వేసి పుష్పాలు చల్లి ఘనంగా నివాళులు అర్పించ ఈ కార్యక్రమములో రవి, దాట్ల ప్రవీణ్, వినయ్, వెంకన్న గిరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాతీర్పు జీర్ణించుకోలేక అభివృద్ధికి అడ్డంకులు

### భౌతిక దాడులకు ఉసికొల్పుతున్న వారిపై పిర్యాదు

### భజ్యాతండా సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు

**టీ మీడియా,ఏప్రిల్14,సింగరేణి(కారేపల్లి):**గ్రామపంచాయతీ ఎన్నికలలో ఓటమిని జీర్ణించుకోలేక అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని సింగరేణి మండలం భజ్యాతండా గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు అన్నారు. మంగళవారం కారేపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ హనుమంతరావు మాట్లాడుతూ గత 5 ఏండ్ల కాలం సర్పంచ్‌గా పని చేసినవారు కాంట్రాక్టు పనులు సైతం నిర్వహించారని, అభివృద్ధి పనులకు గ్రామపంచాయతీ బోరు నీటినే వినియోగించారన్నారు. ప్రజాతీర్పుతో పదవీ పోయిన తర్వాత ఓటమి జీర్ణించుకోలేక తాము పంచాయతీ అభివృద్ధి చేస్తుంటే కొందరు గ్రామస్తులను పావులుగా ఉపయోగించి అభివృద్ధికి అటంకాలు సృష్టించటం, సర్పంచ్, జీపీ వర్కర్లపై దాడులకు ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు.వారిపై అధికారులకు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.తాము రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈసమావేశంలో ఉప సర్పంచ్ భూక్యా మోహన్‌రావు, గ్రామస్తులు అజ్మీర హేమ్లానాయక్, అజ్మీర నరేన్, సురేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## పేరుపల్లి లో ఎంపీ నిధులతో బోరు నిర్మాణం

### ఎంపీకి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు

**టీ మీడియా,ఏప్రిల్14,సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామానికి కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు చేసిన వినతి మేరకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి హ్యాండ్ బోరుకు నిధుల మంజూరు చేశారు. హ్యాండ్ బోర్ పనులను గ్రామ సర్పంచ్ బానోత్ పద్మావతి మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భానోత్ పద్మావతి మాట్లాడుతూ పేరే పెల్లి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించడం పట్ల ఎంపికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, కారేపల్లి బ్రిలియంట్ స్కూల్ అధినేత మల్లెల నాగేశ్వరరావు, వార్డు సభ్యులు అజ్మీర కవిత, గుంపెనపల్లి మమత, బానోత్ వీరభద్రు, ఎండి మౌలాలి, గ్రామ పెద్దలు వేములూరి కోటాచారి, పులకాని సత్తిరెడ్డి, మద్యానపు శ్రీను, కెలోత్ శ్రీను, కంచర్ల శ్రీనివాసరెడ్డి, మేడ వెంకన్న, బుడిగ సత్యనారాయణ, బుడిగ రామయ్య, నల్లమోతు కోటేశ్వరరావు, మేస్త్రీ శ్రీను, గణపారపు లక్ష్మీనారాయణ, ఉప్పుగల్ల శ్రీను, బండారి నాగేశ్వరరావు, మద్యానపు సుధాకర్, పెద్దిరాజు ఫణి, పత్తేం నవీన్, మద్యానపు వెంకటేశ్వర్లు, తేనే వీరయ్య, తెలగొర్ల బద్రి, రాయల శ్రీను, రిషి, పాషా, జాని, సిరికొండ యాకూబ్, పప్పుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతి

**టీ.మీడియా,ఏప్రిల్14 ,చింతూరు:**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం,చరిత్ర విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘ సంస్కర్త, ప్రథమ న్యాయ శాఖమంత్రి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్య ద్వారానే సాధికారత సాధ్యమని ఆయన నమ్మిన సిద్ధాంతాలను విద్యార్థులకు వివరించారు."చదువుకో, సంఘటితమవ్వు, పోరాడు" అనే అంబేద్కర్ పిలుపును విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం. శేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యంగా యువత ఆయన బాటలో పయనించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.సాయికుమార్ అధ్యాపకులు డాక్టర్ వై.పద్మ, డాక్టర్ కె.శకుంతల, ఎస్. అప్పనమ్మ,జి. హారతి, కె.శైలజ, ఆర్.మౌనిక,బి. శ్రీనివాసరావు,ఎన్.ఆనంద్, కె.లక్ష్మీ ప్రసన్నకుమారి,ఆర్.కిరణ్మయి, కె.కీర్తి, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ 135 జయంతి

**టీ.మీడియా,ఏప్రిల్14 ,చింతూరు:**పోలవరం జిల్లా చింతూరు మండల కేంద్రంలో కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ వసతిగృహంలో మంగళవారం ఘనంగా 138వ అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి గా పాల్గొన్న చదలవాడ కృపాకర్ మాట్లాడుతూ భారతదేశానికి దశ దిశ చూపించినటువంటి మహనీయుడని పేర్కొన్నారు.ఆర్టికల్ 19 భావన ప్రకటన స్వేచ్ఛ, సమానత్వం రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు.జీవించే హక్కు మాట్లాడే హక్కు రిజర్వ్ బ్యాంక్ రూపకర్త, హిరాకుడ్ ప్రాజెక్ట్ రూపకర్త.పత్రిక పత్రికలకు ఆర్టికల్ ఆర్టికల్ 19 ప్రకారం భావ ప్రకటన కల్పించారని,కార్మిక చట్టాలను రూపొందించారని అన్నారు. అలాగే అంబేద్కర్ ఆలోచన విధానం అమలు చేస్తే భారతదేశంలో సస్యశాలమని,అంబేద్కర్ హిందూ బిల్ కోడ్ భూములను జాతీయం చేయడం,ఇంటికి మూడు ఎకరాల భూమి, ఇంటికి ఒక ఉద్యోగం అంబేద్కర్ ఆలోచన విధానమన్నారు. ఆయన సేవలను కృపాకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది హరిబాబు, ప్రతాప్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారం లేక విపక్షం విలవిల

మనం అధికారంలో ఉన్నామని, ఆ బాధ్యతను గుర్తెరిగి ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.

**ప్రతిపక్షాల మాయమాటలను తిప్పికొట్టాలి**

పదేళ్లపాటు రాష్ట్రాన్ని ఏలిన వారు అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి విమర్శించారు. అధికారం పోయిందన్న కసితో నిప్పు తొక్కిన కోతుల్లా ఎగురుతున్నారని, వారి మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. మనం చేసిన అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమాన్ని గడప గడపకూ వివరించగలిగితే కాంగ్రెస్ విజయ పరంపరను ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు.

**వేడుకగా ప్రమాణ స్వీకారం**

పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులు ఉత్సాహంగా బాధ్యతలు చేపట్టారు. డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామదాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి యువకుడి ఆత్మహత్య

**టీ.మీడియా,ఏప్రిల్14 ఆళ్ళపల్లి**

పురుగు మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆళ్ళపల్లి మండలంలో సోమవారం రాత్రి జరిగినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం.సోమేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. కిచ్చెనపల్లి గ్రామానికి చెందిన పడిగ సతీష్ (26) సోమవారం పురుగు మందు తాగాడు. విషయం ఆలస్యంగా తెలుసుకున్న కుటుంబ సభ్యులు రాత్రిపూట చికిత్స నిమిత్తం స్థానిక 108 వాహనంలో ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించి, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలిస్తుండగా మార్గమధ్యలో సతీష్ మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, కొత్తగూడెంలో పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. మద్యానికి బానిసైన సతీష్ క్షణికావేశంలోనే బలవన్మరణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## మహనీయుడు అంబేద్కర్

**సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి**

**టీ మీడియా, ఏప్రిల్ 14-పెనుబల్లి**

మహనీయుడు అంబేద్కర్ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. మంగళవారం వియం బంజర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సభ తాండ్ర రాజేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. ముందుగా మండలంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొలికి పోగు వెంకటేశ్వరరావు, మాల మహానాడు రాష్ట్ర నాయకులుమేక తొట్టి కాంతయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు కాటినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, వియం బంజర్ సర్పంచ్ భూక్య ప్రసాద్, ఉపసర్పంచ్ తాళ్లూరు రవి, అలగోజుచిన్న నరసింహస్వామి, మాజీ జెడ్పిటిసి చెక్కిలా ల మోహన్ రావు, గాయం తిరుపతిరావు, వంగ గిరిజాపతి, తడికమళ్ళ చిరంజీవి పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**సమానత్వానికి పునాది**

**భారత రాజ్యాంగం :ఎస్పీ**




**టీ.మీడియా,ఏప్రిల్14 ,భద్రాద్రి కొత్తగూడెం:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని, దేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని, విద్య, ఆర్థిక, నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు.భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని, “ఒక వ్యక్తి – – ఒక ఓటు” అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు . కుల, మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు .జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూలి , విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన దేశం అయినప్పటికీ భారతదేశం ఐక్యంగా నిలబడటానికి ప్రధాన కారణం రాజ్యాంగమని అన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత రాజ్యాంగం చాలా తక్కువ సవరణలతోనే సమర్థవంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు.మాజంలో మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా కృషి చేయాలని, అంబేద్కర్ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్–అలైవ్” కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం కలెక్టర్ జడ్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ మద్దెల శివకుమార్, సబ్బారపు మధుసూదన్ రావు, పీక కృష్ణ, కుసపాటి శ్రీనివాస్, కోలపూరి ధర్మరాజు, సలింగటి శ్రీనివాస్, కమిటీ కో-కన్వీనర్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో డా॥ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**టీ మీడియా, ఏప్రిల్ 14 ,ఖమ్మం:** భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించినట్లు యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం నిర్వహించిన వేడుకలలో కృష్ణ ప్రసంగిస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం ఐకమత్యంగ నిలబడటంలో అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే మూలం అని కొనియాడారు. రాష్ట్రాలుగా, ప్రాంతాలుగా, భాషలుగా విడిపోయినప్పటికి బిన్నత్వంలో ఏకత్వం కేవలం బలమైన రాజ్యాంగం ద్వారా మాత్రమే సాధ్యమైందని తెలిపారు. పౌరుల సమానత్వంతో పాటు మహిళా హక్కుల సాధనలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ పోరాటం నేటి యువతకు ఆదర్శమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. సమాన వేతనం, మహిళలకు ప్రసూతి సెలవలు, 8 గంటల పనిదినాలు వంటి కీలక చట్టాలను తీసుకురావడంలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ కృషి అనిర్వచనీయమని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సంస్థను ఏర్పాటు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టంగా నిలబెట్టింది డా॥ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. కొలంబియా యూనివర్శిటి వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంలో సైతం డా॥ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని లైబ్రెరిలో ఏర్పాటు చేసి కీర్తిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఫార్మింగ్‌లో

కలగకుండా షరతులు ఉన్నాయా?3. ఆర్గనైజర్ల రిజిస్ట్రేషన్ఆర్గనైజర్లను అధికారికంగా నమోదు చేయాలి.కంపెనీ అథరైజేషన్ ఉందా చెక్ చేయాలి4. వివాద పరిష్కారంరైతు . కంపెనీ సమస్యలు త్వరగా పరిష్కరించాలిఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి5. అక్రమాలపై చర్యలుఒప్పందం లేకుండా సాగు చేయిస్తేధర తగ్గించి కొనుగోలు చేస్తే కంపెనీలపై చర్యలు తీసుకోవాలి6. అవగాహన కార్యక్రమాలు.రైతులకు హక్కులపై అవగాహన కల్పించాలి.అగ్రిమెంట్ ప్రాముఖ్యత చెప్పాలి.

**జరుగుతున్నది ( గ్రౌండ్‌లో పరిస్థితి)**

చాలా ఒప్పందాలు అధికారికంగా నమోదు కావడం లేదు. ఆర్గనైజర్లపై పర్యవేక్షణ లేదు.రిజిస్టర్ కాని ఆర్గనైజర్లు ఎక్కువ.అధికారిక గుర్తింపు లేకుండా పనిఫిర్యాదుల పరిష్కారం ఆలస్యం.రైతులు తిరుగుతూ తిరుగుతూ న్యాయం కోసం వేచి ఉండాలి. కంపెనీలపై కఠిన చర్యలు తక్కువఉల్లంఘనలు జరిగినా కఠిన చర్యలు అరుదు.చాలా రైతులకు ఒప్పందాల గురించి తెలియదు.చట్టాలు ఉన్నాయి కానీ అమలు బలహీనంగా ఉంది.వ్యవసాయ శాఖ అధికారులు కొందరు అక్రమార్కులతో కుమ్మక్కయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**శ్రీనివాసరావు నకిలీ అగ్రిమెంట్లు..?**

ఖమ్మం నియోజకవర్గ పరిధిలో కాంట్రాక్ట్ ఫార్మింగ్ పేరుతో నకిలీ అగ్రిమెంట్లు వెలుగులోకి వస్తున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారిక పత్రాలు లేకుండానే కొందరు వ్యక్తులు కంపెనీ ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నట్టు సమాచారం. శ్రీనివాసరావు అనే వ్యక్తి తనకు అధికారిక అథరైజేషన్ లేకపోయినా...

ఇండిగో సీడ్స్”కంపెనీ ప్రతినిధిగా పేర్కొంటూ స్టాంప్ పేపర్ కొనుగోలు చేసిన వెండర్ అడ్రస్ మున్సిపల్ రికార్డుల్లో లేదని స్థానికులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలోవేల సంఖ్యలో నకిలీ అగ్రిమెంట్లు ఉన్నాయా? అనే అనుమానం వ్యక్తమవుతోంది.మాకు కంపెనీ పేరుతో అగ్రిమెంట్లు ఇచ్చారు...ఇప్పుడు అవి నిజమో కాదో తెలియడం లేదు” అని కొందరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.